విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :157 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 24 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

- ప్రధాన సవాలుగా రెబల్ అభ్యర్థుల బెడద
- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్
- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది
- సీఎం చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



**అమరావతి**

స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల ఒత్తిళ్లు, రెబల్స్ బెడద, మిత్రపక్షాల డిమాండ్ల మధ్య సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలు ఎలా ఉండబోతున్నాయి అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు

వివరాలు 2లో..



# ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

- టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య స్వల్ప ఘర్షణలు
- స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది
- కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు.

## విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలి
- గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది
- దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి
- కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి



## లైసెన్స్‌కు కొత్త రూల్స్

- డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు
- భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భవన
- విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు



- అమెరికా వర్క్ వీసా రూల్స్‌పై రూబియో
- అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం

## పెరుగుతున్న వాయు కాలుష్యం



- హైదరాబాద్, సంగారెడ్డిలో జాతీయ పరిమితి కంటే 33.3 శాతం ఎక్కువ
- తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వాయు కాలుష్యం పెరిగిపోతోంది
- వాతావరణంలో కలుస్తున్న దుమ్ము, ధూళి వల్ల పీఎం
- 10 స్థాయి జాతీయ ప్రమాణాల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.



## భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు

- 60 నిమిషాల పాటు గాల్లో ఉండేలా డిజైన్
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది.
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తయారీ..

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు



- చంద్రబాబుపై జగన్ ఫైర్
- నామినేషన్ కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు చేశారన్న జగన్
- వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపాటు
- సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని విమర్శ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణకాసుర పాలన నడుస్తోందని ఆయన మండిపడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్‌తో పాటు సుప్రీంకోర్టును కూడా

వివరాలు 2లో..



## దేశం ముందు వాస్తవాలు పెట్టండి

- మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు- చైనా పాలసీపై తీవ్ర విమర్శలు
- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్లు ఇచ్చేశారని ఆరోపించారు.
- అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం




- 25న తుది జాబితా ప్రకటన
- రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది.
- నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు
- నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది

# ఆఖరి రోజు నామినేషన్ల పర్వం



స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు.

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో ఛైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.

### వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాన్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఈనెల 25న ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన, తుది జాబితా ప్రకటన ఉంటుంది.

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నేడు చివరిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది. చీరాలలో టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ర్యాలీగా వచ్చి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ కేంద్రం వద్దకు వచారు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్లు పర్వం ప్రశాంతంగా సాగింది. కౌతాళంలో నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్ దాఖలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు శ్రీరామ్?తో కలిసి నామినేషన్?కు వెళ్లారు.

పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో : సుప్రీంకోర్టు ఆదేశాలతో పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ దాఖలు సమయం పొడిగించడంతో కడప జిల్లా మైదుకూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామపత్రాలు సమర్పించారు. కడప జిల్లా వేంపల్లిలో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులను విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో నామినేషన్ వేసేందుకు వెళ్లనీయడం లేదంటూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రహదారిపై బైటాయించారు. నామినేషన్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా వెళ్లడం నిషేధమని అభ్యర్థి తనతో పాటు మరో ఇద్దరినీ అనుమతిస్తామని పోలీసులు సర్దిచెప్పారు. నామపత్రాలు సమర్పించే అభ్యర్థులను క్యూ లైన్ ద్వారా ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచంగిపుట్టు మండలంలో నామినేషన్లు కోలాహలంగా సాగింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, గొలుగొండ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.

### రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

అంతకుముందు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

-మొదటిపేజీ తరువాయి

ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది. సీఎం నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమై దాదాపు 40 నిమిషాల పాటు చర్చించుకున్నారు. ఎన్నికల తాజా పరిణామాలు, గ్రామీణ స్థానిక సంస్థల్లో సీట్ల పంపకాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన ఆశావహులు తమకు అవకాశం ఉన్న స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు వ్యవహారం అధినేతలకు సవాలుగా మారింది.



ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల ఫార్ములా అమలైంది. మొత్తం 123 స్థానాల్లో జనసేనకు 24, బీజేపీకి 9 స్థానాలు కేటాయించారు. ఈ లెక్కన జనసేనకు దాదాపు 20 శాతం, బీజేపీకి 7 శాతం మేర వాటా దక్కింది. మరి ఇదే ఫార్ములాను ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తారా? లేక గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల బలం, స్థానిక రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా సీట్ల కేటాయింపుల్లో మార్పులు చేస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

### రాజకీయ వర్గాల్లో ప్రచారం

గ్రామీణ స్థానిక ఎన్నికల్లో 30 శాతం సీట్లు కేటాయించాలని పవన్ కల్యాణ్ కోరినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. స్థానికంగా పార్టీల బలాబలాలను బట్టి సర్దుబాటు చేసుకుందామని చంద్రబాబు బదులిచ్చినట్లు సమాచారం. పవన్‌తో సమావేశం అనంతరం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ విడిగా భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులకు కేటాయించాల్సిన సీట్లపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయం సాధించేందుకు అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సీట్ల సర్దుబాటులో అసంతృప్తులు, రెబల్ అభ్యర్థుల బెడదే ఇప్పుడు ప్రధాన సవాలుగా కనిపిస్తోంది. నామినేషన్లు దాఖలు చేసిన ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పించాలి? సీటు దక్కని నేతలను ఎలా బుజ్జగించాలి? అన్నది పార్టీల ముందున్న ప్రశ్న. నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అసంతృప్తులను సముదాయించి, రెబల్స్ పోటీని తగ్గించగలిగితేనే క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతను నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. పార్టీ శ్రేణుల ఆకాంక్షలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించడంపైనే సీట్ల పంపకాల ఫలితం ఆధారపడి ఉంది. అధినేతల చర్చలు సర్దుబాటుకు మార్గం సుగమం చేస్తాయా? ఇంకా కొన్ని స్థానాలపై సంప్రదింపులు కొనసాగుతాయా? అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

## ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో ఛైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.

వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో : పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాన్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు



-మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించామని తెలిపారు.

తమ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిందని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి.






**పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్.**

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల విధుల పై ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ సూచించారు. శుక్రవారం కొత్తూరు లోని ఎ.ఎమ్.ఎ. ఆదినారాయణ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్నికల నియమావళి, ఓటింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల గుర్తింపు, చెరగని సిరా వినియోగం, బ్యాలెట్ పత్రాల జారీ తదితర అంశాల పై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయడం, పేపర్ సీల్స్ వేయడం, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసే విధానం పై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.

అలాగే టెండర్డ్ ఓట్లు, ఛాలెంజ్డ్ ఓట్ల నిర్వహణతోపాటు అంధులు, దివ్యాంగులైన ఓటర్లకు సహాయం అందించే సమయంలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, పోలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయానికి అనుగుణంగా నిర్వహించే విధానం పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ప్రతి అధికారి కచ్చితంగా పాటించాలని, పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ సౌరమార్యమాన్ పటేల్, డిప్యూటీ సీఈవో, అనకాపల్లి ఎంపీడీవో, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం.







**స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తాం మంత్రి సవిత.**

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ విజయానికి బాటలు వేస్తాయని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. పెనుకొండ మున్సిపల్ చైర్మన్, 23 వార్డులతో పాటు 5 మండలాల ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆమె పేర్కొన్నారు. పెనుకొండ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీ అభ్యర్థులు మంత్రి సవిత ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. ప్రజల ఆదరణతో నియోజకవర్గంలోని అన్ని స్థానిక సంస్థల స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల కోలాహలం మధ్య ఎంపీటీసీ నామినేషన్ వేసిన గోపాలకృష్ణ.



- పదవి కోసం కాదు... ప్రజల సేవ కోసం మా ప్రయాణం రొంగలి.
- ప్రజల ఆశయమే మా లక్ష్యం... గ్రామాభివృద్ధే మా సంకల్పం.
- మాటల్లో కాదు... చేతల్లో అభివృద్ధి చూపించడమే మా నినాదం.
- ప్రజల నమ్మకమే మా బలం... ప్రజాసేవే మా మార్గం.
- తెలుగుదేశం పార్టీ జెండా నీడలో... ప్రజల ఆశీర్వాదాలతో ముందడుగు.
- తాణాం గ్రామ అభివృద్ధి కోసం... రొంగలి గోపాలకృష్ణ అడుగు ముందుకు.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** మండలం లోని, తాణాం గ్రామం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా రొంగలి గోపాలకృష్ణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసారు. నిరాడంబరతకు నిదర్శనం గోపాలకృష్ణ, గోపాలకృష్ణ జిల్లా టిఎన్టియుసి అధ్యక్షుడు గా వున్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను రాజకీయాల్లో వున్నది పదవుల కోసం కాదు అని, నిస్వార్థ ప్రజాసేవ కోసం అని అన్నారు. ప్రస్తుత రాజకీయ ప్రపంచంలో పేదలకు నిస్వార్థముగా సేవచేసే నాయకులు కరువు అవుతున్నారు అని, తనను అత్యధిక మెజారిటీ తో గ్రామస్తులు గెలిపిస్తే పేదల సేవే పరమార్థంగా గ్రామాన్ని అభివృధి పదంలో ముందుకు తీసుకు వెళతాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాణాం మాజీ ఎంపీటీసీ రొంగలి సునీత, గోరుపూటి ధనలక్ష్మి, ( బీజేపీ జిల్లా సెక్రటరీ, సబ్బవరం మండల ఇంచార్జ్), గోరుపూటి సన్యాసిరావు (మాజీ వార్డ్ మెంబర్), పయిల శ్రీరామ్ మూర్తి (స్కూల్ మాజీ చైర్మన్) పాల్గొనడం జరిగింది.

# ఉమ్మడి ఎన్డీఏ జెడ్పీటీసీ అభ్యర్థిని గా చింతకాయల సుజాత ముత్యాలు నామినేషన్.




**భారీ ర్యాలీగా తరలివచ్చిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు.**

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** పరవాడ ఉమ్మడి ఎన్డీఏ కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా చింతకాయల సుజాత ముత్యాలు శుక్రవారం అనకాపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ర్యాలీగా బయలుదేరి జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న ఆమె ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుజాత ముత్యాలుకు మద్దతు తెలిపారు. ర్యాలీతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది.



కూటమి అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేయడంతో పరవాడ మండలంలో ఎన్నికల సందడి మరింత పెరిగింది. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## హోం మంత్రిని కలిసిన మేయర్ అభ్యర్థి శ్రావణి.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 23:** విశాఖ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణి, హోం మంత్రి వంగలపూడి అనితతో భేటీ అయ్యారు. ఎంవీపీ కాలనీ క్యాంపు కార్యాలయంలో హోం మంత్రి అనితను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన ముక్కా శ్రావణి. మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణిని శాలువాతో సత్కరించి, అభినందించిన హోం మంత్రి అనిత. ఈ సందర్భంగా పలు అంశాల పై చర్చించిన హోం మంత్రి అనిత, ముక్కా శ్రావణి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమికి ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమన్న హోం మంత్రి అనిత. జీవీఎంసీ మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణిని రికార్డు మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చిన హోం మంత్రి అనిత. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించిన మంత్రి అనిత.

## బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సతీమణి ప్రచారం

- కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి..
- 46, 16, 19వ వార్డుల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ప్రచారం.
- సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎన్డీఏ చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.
- బీజేపీ అభ్యర్థులతో కలిసి వార్డుల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించిన త్రివేణి.








**ధర్మవరం, పెన్ సత్తా, అక్టోబర్ 23:** బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి శుక్రవారం ఉదయం ధర్మవరం పట్టణం లోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 46 వ వార్డు అభ్యర్థి జింకా భారతి, 16 వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19 వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి లతో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడి, బీజేపీ అభ్యర్థులను కమలం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, ఎన్నికల్లో విజయాన్ని అందించాలని ఆమె కోరారు.

## మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి.

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.**



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** అనకాపల్లి జిల్లా లోని యలమంచిలి మున్సిపాలిటీ, నర్సీపట్నం మున్సిపాలిటీ ఎన్నికలు మొదట ఈ నెల 28 వ తేదీన జరగాల్సి ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం ఆ ఎన్నికలను వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం, పోలింగ్ ప్రక్రియ నవంబర్ 1 వ తేదీన నిర్వహించబడుతుందని, అవసర మైతే రీపోలింగ్ నవంబర్ రెండవ తేదీన నిర్వహిస్తామని, ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియ నవంబర్ 3 వ తేదీన జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# గన్నవరం ఎస్సీ కాలనీ నుంచి టీడీపీ లోకి భారీగా చేరికలు.

- 100 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలకు టీడీపీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే యార్లగడ్డ.
- విజయవాడ పార్టీ కార్యాలయంలో చేరికలు.. సాదరంగా ఆహ్వానించిన యార్లగడ్డ వెంకట్రావు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి యార్లగడ్డ.
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.





**గన్నవరం, పెన్ సత్తా, అక్టోబర్ 23:** పట్టణం లోని ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయవాడ లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు స్థానిక నాయకులతో కలిసి వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. వైసీపీకి చెందిన బత్తుల సురేష్, నిడమర్తి రాంబాబు, పొలిమేర సుధాకర్ తో పాటు తదితరులు తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అందిస్తున్న పాలన పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడపాటి తులసి మోహన్, కాసర్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, పాలడుగు నాని, తిరువీధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా.

- అధికారులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ పేషీ హెచ్చరిక.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 23:** విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ పేరు, గుర్తింపుతో గుర్తు తెలియని వ్యక్తి నకిలీ వాట్సాప్ ఖాతాను సృష్టించి, పలువురికి సందేశాలు పంపిస్తూ డబ్బులు కోరుతున్నట్లు కలెక్టర్ పేషీ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేషీ ఒక ప్రకటనలో హెచ్చరించింది. కలెక్టర్ పేరుతో డబ్బులు కోరుతూ వచ్చే అనుమానాస్పద వాట్సాప్ సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి సున్నిత మైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు బదిలీ చేయవద్దని స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని కలెక్టర్ పేషీ కోరింది.




## ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** గౌరీ పంచాయతన దేవస్థానం నందు, గౌరీ పరమేశ్వరుల 221 వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులుబి అంపోలు గోపాల కృష్ణ శర్మ ,శేషు , వేదవిదు లైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో కొణతాల ఈశ్వరరావు పుష్పలత దంపతులు, జస్వంత్ దేదీప్య దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అతిథులు గౌరీ గీత మహిళా మండలి, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్,, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# జెడ్పీటీసీగా చింతమనేని సాయి నవ్యశ్రీ నామినేషన్ దాఖలు.











- ర్యాలీలో అంబరాన్నంటిన సంబరాలు, అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన జనం.
- ఢిల్లీ యూనివర్సిటీ విద్యాధికురాలు నవ్యశ్రీ.
- సేవాతత్పరతే ఊపిరిగా ప్రజాక్షేత్రం లోకి చింతమనేని మూడో తరం వారసురాలు.
- దుగ్గిరాల నుంచి ఏలూరు జెడ్పీ కార్యాలయం వరకు వేలాది మందితో పాదయాత్ర, భారీ ర్యాలీ.
- తల్లిదండ్రుల ఆశీస్సులు, గంగానమ్మ, రాట్నాలమ్మ దర్శనంతో ఎన్నికల సమరం లోకి ముందడుగు.

**పెదవేగి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** దెందులూరు నియోజకవర్గంలో చింతమనేని కుటుంబం నుంచి మూడో తరం రాజకీయ అరంగేట్రం పండగ వాతావరణంలో ఘనంగా మొదలైంది. ఏలూరు జిల్లా పెదవేగి జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కుమార్తె చింతమనేని సాయి నవ్యశ్రీ శుక్రవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు ఆమె ఏలూరు తూర్పు వీధి లోని గంగానమ్మ అమ్మవారి ఆలయంలో, అలాగే పెదవేగి మండలం రాట్నాలకుంట లోని రాట్నాలమ్మ అమ్మవారి ఆలయంలో నామినేషన్ పత్రాలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో తల్లిదండ్రులు చింతమనేని ప్రభాకర్, రాధారాణి గార్ల పాదాలకు నమస్కరించి ఆశీస్సులు, మంగళహారతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో పాటు పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు నవ్యశ్రీ కి పుష్పగుచ్ఛాలు అందజేసి విజయీభవ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

దుగ్గిరాల నుంచి ఏలూరు వరకు జనప్రవాహం: దుగ్గిరాల క్యాంపు కార్యాలయం నుండి ఏలూరు జెడ్పీ కార్యాలయం వరకు చింతమనేని నవ్యశ్రీ చేపట్టిన పాదయాత్ర, వాహన ర్యాలీ అపూర్వ ప్రజాదరణ నడుమ సాగింది. దారిపొడవునా వేలాది మంది మహిళలు ప్రజలు నీరాజనాలు పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ, మంగళహారతులతో స్వాగతించారు. భారీ క్రేన్ల సాయంతో గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. దెందులూరుతో పాటు ఏలూరు జిల్లా లోని ఏలూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు, ఉంగుటూరు, సహా పలు నియోజకవర్గాల నుంచి కూటమి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి జై కొట్టారు. అనంతరం ఏలూరు లోని జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఉన్నత విద్యార్హతలు -- సేవా పథంలో నవ్యశ్రీ: రాజకీయ కుటుంబ నేపథ్యంతో పాటు చింతమనేని సాయి నవ్యశ్రీ కి అత్యున్నత విద్యార్హతలు, సామాజిక దృక్పథం ఉన్నాయి. విద్యార్హతలు: దేశ రాజధాని ఢిల్లీ లోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర కాలేజ్ - ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బి.ఎ. (ఆనర్స్) పొలిటికల్ సైన్స్, ఆపై సోషియాలజీలో మాస్టర్స్ (ఎం.ఎ.) పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమైన అనుభవంతో పాటు గ్రామీణాభివృద్ధి, సామాజిక సిద్ధాంతాల పై లోతైన పట్టు సాధించారు. సేవా కార్యక్రమాలు (చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్): 'చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా నియోజకవర్గంలో వృద్ధులకు సేవ కార్యక్రమాలు, వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ, నిరుపేద యువతకు మెగా డీఎస్సీ వంటి ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించడం వంటి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వృధాగా పోయే సన్మాన శాలువాలను సేకరించి అనాథ పిల్లలకు దుస్తులుగా మార్చి కుట్టించే వినూత్న ఎకో-రీసైక్లింగ్ కార్యక్రమం ద్వారా ఆమె గుర్తింపు పొందారు. కొల్లేరు సమస్యల పై గతంలో కేంద్ర సాధికార కమిటీ (సిఈసి) ముందు ప్రజావాణిని వినిపించడంలో క్రియాశీల పాత్ర పోషించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సందర్శన, డ్వాక్రా మహిళల ఆర్థిక సాధికారతకు స్వయంగా కృషి చేస్తున్నారు. మూడో తరం నాయకత్వం -- అధిష్ఠానం మాటే శిరోధార్యం: నవ్యశ్రీ తాతగారైన దివంగత చింతమనేని కేశవరావు గతంలో దుగ్గిరాల సర్పంచ్‌గా సేవలందించగా, తండ్రి చింతమనేని ప్రభాకర్ 3 వ సారి దెందులూరు ఎమ్మెల్యేగా, మాజీ ప్రభుత్వ విప్‌గా గుర్తింపు సాధించారు. నేడు మూడో తరం నుంచి నవ్యశ్రీ నేరుగా ప్రజాక్షేత్రం లోకి రావడం, ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో ఆమె పేరు ముందంజలో ఉండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. నామినేషన్ అనంతరం నవ్యశ్రీ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమావధిగా భావించి ముందుకు సాగుతున్నానని, తనకు పెదవేగి జెడ్పీటీసీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి, కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్మన్ పదవి పై పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా శిరసావహిస్తానని, ప్రజల సంక్షేమం, ప్రాంత సమగ్రాభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ ఛైర్పర్సన్ గారపాటి. రామసీత, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బొప్పన సుధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, మండల పార్టీల అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, నాగనబోయిన సత్యనారాయణ, మరడాని రవి, నేతల రవి, వంకినేని భాను ప్రకాష్, దెందులూరు నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు, పలువురు క్లస్టర్ ఇంచార్జిలు, సొసైటీల చైర్మన్లు, తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుశాఖ అందించే సేవల పై అవగాహన కల్పించేందుకే ఓపెన్ హౌస్.

**విజయనగరం జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ పి. కిరణ్ కుమార్.**







**విజయనగరం, పెన్ సత్తా, అక్టోబర్ 23:** పోలీసుశాఖ వినియోగించే ఆయుధాలు, టెక్నాలజీ, డ్రోన్స్, డాగ్స్ స్క్వాడ్ పట్ల ఎన్ సి సి విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా పోలీసుశాఖ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో "ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో అదనపు ఎస్పీ పి. కిరణ్ కుమార్ హాజరై, 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎఆర్ అదనపు ఎస్పీ పి. కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు 'ఓపెన్ హౌస్'ను సందర్శించి, ఎన్ సి సి విద్యార్థులతో మమేక మై, విద్యార్థులతో అప్యాయంగా మాట్లాడి, పోలీసుశాఖ వినియోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు, సాంకేతికత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్థం ఈ రోజున "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ 'ఓపెన్ హౌస్' లో పోలీసుశాఖ కేసుల చేధనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, వివిధ ఆయుధాలు, డ్రోన్స్ వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడివార్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్స్, సిగ్నల్స్, స్పీడ్ గన్ మరియు ఇతర పరికాలు, నేర పరిశోధనలోను, బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు, శక్తి యాప్ గురించి విద్యార్థులకు ఆసక్తి కలిగే రీతిలో వివరించామన్నారు. ఆయుధాలు: శాంతి భద్రతల పరి రక్షణలో భాగంగా పోలీసుశాఖ వినియోగించే 303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, పిస్టల్, కార్బైన్, ఎంపి 5కె సబ్ మెషిన్ గన్, . 22 రైఫిల్, మోర్టార్, 5.56 ఎంఎం ఇన్సాస్, 7.62 ఎంఎం ఏకే 47, ఎల్ఎంజి, గ్రేనేడ్, టియర్ గ్యాస్ గన్, మల్టీషెల్ లాంచర్ ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. కమ్యూనికేషన్: జిల్లా పోలీసు శాఖలో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. ఏదైనా విషయాన్ని ఒకరి నుండి వేరొకరికి చేరవేయడానికి విహెచ్ఎఫ్ సెట్ ద్వారా సమాచారాన్ని తెలుపుతారన్నారు. బందోబస్తు విధుల్లో ఏదైనా సమాచారాన్ని, ఆదేశాలను పోలీసు అధికారుల మరియు సిబ్బందికి అందరికి ఒక్కసారే తెలిపేందుకు, తెలుసుకొనేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని కమ్యూనికేషన్ అధికారులు విద్యార్థులకు వివరించారు. క్లూస్ టీం: నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించేందుకు క్లూస్ టీం పనిచేస్తుందన్నారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రలు సేకరించేందుకు ఉపయోగించే పరికరాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేలి ముద్రలు సేకరించడం ద్వారా కీలక మైన కేసులలో నేరస్థులను పట్టు కొనేందుకు ఉపయోగపడతాయన్నారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ : ముఖ్య మైన, అతి ముఖ్య మైన వ్యక్తులు జిల్లాకు వచ్చినపుడు, బహిరంగ సభలు నిర్వహించినపుడు ఆయా ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపడతాయన్నారు. కీలక మైన కేసుల్లో నేరస్థులను గుర్తించుటకు, నేరం జరిగిన ప్రదేశంలో ట్రాక్ చేసి నేరస్థులను గుర్తించుటలో డాగ్ స్క్వాడ్ ఎంతో కీలకంగా పని చేస్తుందన్నారు. నేర పరిశోధనలోను, బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి ఎన్సిసి విద్యార్థులకు బాంబు స్క్వాడ్ నిపుణులు వివరించి, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ట్రాఫిక్ ఇక్విప్మెంట్స్: వాహనాలను రెగ్యులేట్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్యాటన్ లైట్స్, బ్రీత్ ఎనలైజర్స్, స్పీడు గన్స్ పని తీరును, రహదారి భద్రతను సూచించే వివిధ సిగ్నల్స్ సింబల్స్ను విద్యార్థులకు చూపి, సైన్ బోర్డుల ఆవస్యకత, ఏమీ సూచిస్తున్నదన్న విషయాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.

మహిళల భద్రత: మైనరు బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి, ఏ తరహా బ్యాడ్ టచ్ తమను లైంగిక వేధింపులకు గురి చేసినట్లుగా భావించవచ్చును, ఆయా సందర్భంలో ఎవరికి తెలియజేయాలి, ఎలా వ్యవహరిం చాలన్న విషయాలను మహిళా పిఎస్ ఎస్ఐ భాగ్యం, మహిళా సిబ్బంది విద్యాదర్థులకు వివరించారు. పోలీసు శాఖ విధులు, శాంతి భద్రతల పరి రక్షణలో పోలీసుల పాత్ర, ప్రజల భద్రత కోసం పోలీసులు వినియోగించే పరిక రాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల కు పోలీసు వ్యవస్థ పనితీరు, పోలీసు విధుల పట్ల మరింత అవగాహన ఏర్పడుతుందని జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ పి.కిరణ్ కు మార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ పి. కిరణ్ కుమార్ ఆర్ఐలు ఎన్.గోపాలనాయుడు, ఆర్.రమేష్ కుమార్ శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టండి.






- భీమిలి జోన్ లో పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను
- పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 23**: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎం. సత్యవేణితో కలిసి భీమిలి జోన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భీమిలి జోన్ పరిధి లోని ఐదు వార్డులకు సంబంధించి చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లు, అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, భద్రపరచడం, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణకు అవసర మైన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భీమిలి జోన్ పరిధిలోని ఐదు వార్డులకు సంబంధించి మొత్తం 78 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణ కోసం ఇద్దరు రిటర్నింగ్ అధికారులు, 84 మంది పోలింగ్ అధికారులు (పీఓలు), 84 మంది సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓలు), 263 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని (ఓ పి ఓలు) నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్న రిటర్నింగ్ అధికారి వి.సతీష్ రాజుకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రానట్లయితే సస్పెండ్ చేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, పోలీసులు పరస్పర అవగాహనతో విధులు నిర్వహించాలన్నారు. ఆర్వోలు నియమావళి పుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని విధుల నిర్వహణ లోపల లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, పోలింగ్ ఆఫీసర్ల కౌంటర్లు, మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్ కౌంటర్లు, మైక్ అనౌన్స్మెంట్ వ్యవస్థను, ఫుడ్ కౌంటర్లను , పోలీస్ కౌంటర్లను ఏర్పాటు చేసి లోపాలు లేకుండా నిర్ణీత కాలంలో ఎన్నికల సామాగ్రి సరఫరా చేసే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం తగరపువలస బంగ్లామెట్ట ప్రాంతంలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఓటర్లు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతున్న తీరుపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అర్హులైన ఓటర్లందరికీ సకాలంలో ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో భీమిలి జోన్ జోనల్ కమిషనర్ విజయకుమార్, పర్యవేక్షక ఇంజనీరింగ్ శాంతిరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటవాసు, డీసీపీ వెంకటేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి ప్రాధాన్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.





అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం కొణతాల.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో 107 వ వార్డు కూటమి అభ్యర్థి మంచి మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. జీవీఎంసీ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 107 వ వార్డు కూటమి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగుతున్నాయని కొణతాల పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వార్డులో కూటమి అభ్యర్థికి ప్రజలు మెజారిటీతో విజయం అందించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. గతంలో ప్రజలు ఎంతో కష్టపడి గెలిపించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఈసారి కూడా మరింత మెజారిటీతో విజయాన్ని అందించాలని కోరారు. ప్రజా స్వామ్యంలో ఎన్నికల వరకు రాజకీయాలు ఉన్నప్పటికీ, ఎన్నికల అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తామని, వార్డులో ఇప్పటికే సుమారు రూ.40--50 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ సహకారంతో రాజుపాలెం రైల్వే బ్రిడ్జికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ పనికి సంబంధించి మరో రూ.50 లక్షలు అందుబాటులో ఉన్నట్లు ప్రసంగంలో ప్రస్తావించారు. అదే విధంగా, కెలుగుపర్తిని పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ సంబంధిత పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని, వార్డు సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుడు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ అరబిందో ఫార్మా లో అగ్ని ప్రమాదం.







**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** ఫార్మాసిటీ లోని అరబిందో ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం తెల్లవారుజామున 5:30 గంటలకు పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లోని అరబిందో ఫార్మా యూనిట్-15 ప్రొడక్షన్ బ్లాక్ లో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం ఐసో ప్రొపైల్ బ్యాచ్ స్టార్ట్ చేస్తూ క్లీనింగ్ చేస్తుండగా పొగ వ్యాపించి మంటలు వచ్చినట్లు చెబుతున్నారు. ఆ సమయంలో షిఫ్ట్ లో తక్కువ మంది ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది, ఎవరికీ గాయాలు కాలేదు. కొద్దిపాటి ఆస్తి నష్టం, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు తప్ప. ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ లేదా కెమికల్ రియాక్షన్ కారణం కావచ్చని అధికారుల అంచనా. పరవాడ ఫార్మా లో తరచూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం కార్మిక వర్గాల్లోనూ, పరిసర గ్రామస్తులను భయాన్ని నింపుతున్నాయి. హోంమంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి కలెక్టర్, ఎస్పీ లతో మాట్లాడి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంతకు ముందు కూడా పరవాడ ఫార్మాసిటీలో తరచు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి, జూన్ లో దక్షిణ్ ఎనర్జీ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు.







## 18వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి బండి జయప్రకాష్‌కు మద్దతివ్వండి

విద్యావంతుడిగా తొలిసారి ఎన్నికల బరిలోకి..ఒక్క అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి

**ధర్మవరం,అక్టోబర్ 23 (పెన్ సత్తా)** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 18వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బండి జయప్రకాష్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి, ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా బండి జయప్రకాష్ మాట్లాడుతూ, విద్యావంతుడిగా తొలిసారిగా మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రజల తరఫున పనిచేసే ప్రతినిధిగా తనను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రజల సమస్యలు, అవసరాలను



తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం పట్టణంలో అభ్యర్థుల ప్రచారంతో ఎన్నికల సందడి నెలకొంది.

# అరవిందో ఫార్మా యూనిట్ ప్రమాదం పై సమగ్ర విచారణ చేయాలి.

ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి డిమాండ్.




**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** ఫార్మసిటీలో అరవింద యూనిట్ 15 లో జరిగిన ప్రమాదం పై సమగ్ర విచారణ చేయాలని ఫార్మసిటీ స్టాప్ ఎండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐదున్నర గంటలకు జరిగిన ఈ ప్రమాదం పై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐ సో ప్రొఫైల్ ఆల్కహోల్ బ్యాచ్ బ్యాచ్ కి మధ్య క్లీన్ చేస్తున్న సందర్భంలో ఫైర్ జరిగిందని బి.పి కి, షుగర్ కి మందులు తయారీ, మెట్ ఫర్ మెన్ మందులు తయారీ విభాగంలో జరిగింది. ప్రొడక్షన్ బ్లాక్ ఎక్స్టెన్షన్ ఏరియా తెల్లవారు అయిదున్నర ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేయడానికి లేకుండా దగ్గరగా నిర్మాణం జరిగినట్లు ఉంది. రాత్రి సి షిఫ్ట్ లో ఉన్న కార్మికుల లిస్ట్ బయట పెట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. భద్రతా వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గనిశెట్టి అన్నారు. ప్రమాదం పై సమగ్ర విచారణతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ఆడిట్ నిర్వహించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కార్మికులు క్షణక్షణం భయాందోళనలో అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఫార్మా పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ప్రమాదం పై జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నట్లు గనిశెట్టి తెలిపారు.ం

# అడుగడుగునా బ్రహ్మరథం..

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి.



**పెందుర్తి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** పెందుర్తి మండలంలో గల 117 వార్డులో జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్సీపీ అభ్యర్థి వరుదు కళ్యాణి కు ప్రజలు అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెందుర్తి డివిజన్ 117 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పీతల విష్ణు మూర్తి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వరుదు కళ్యాణి, పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజు, మన్యం జిల్లా పరిశీలికులు చిన్నఅప్పల నాయుడు, జయరామరాజు, రామానాయుడు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# చోడవరంలో పోటా పోటీగా నామినేషన్లు.

ర్యాలీలు... హోరెత్తించే ప్రచారాలు.



**చోడవరం, పెన సత్తా, అక్టోబర్23:** స్థానిక ఎన్నికల హడావుడి సాధారణ ఎన్నికల కంటే ఎక్కువగా ఉంది. చోడవరం మండలంలో ఉన్న 24 ఎంపీటీసీ సిగ్మెంట్లకు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల పర్వం ఆఖరి రోజు అయిన శుక్రవారం అధికార పార్టీకి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రతిపక్ష పార్టీ వైసిపి నాయకులు భారీగా నామినేషన్లు వేశారు. తమ తమ మద్దతుదారులతో కొందరు ర్యాలీగా స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయానికి వచ్చి నామినేషన్ వేయగా, మరికొందరు బైక్ ర్యాలీగా వచ్చి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. రాయపురాజుపేట ఎంపీటీసీ స్థానానికి టిడిపి సీనియర్ నాయకులు బొడ్డేడ గంగాధర్ తల్లి మాజీ సర్పంచ్ బొడ్డేడ అచ్చియమ్మ నామినేషన్ దాఖలు చేయగా, చోడవరం ఎంపీటీసీ 1 సెగ్మెంట్ కొరకు యూత్ నాయకులు గూనూరు ఎర్ర అప్పలనాయుడు, ఎంపీటీసీ 2 సిగ్మెంట్ కొరకు మహిళా సంఘం నాయకురాలు గూనూరు కనకమహాలక్ష్మి నామినేషన్లు వేశారు. అలాగే వైసిపి నుండి ఎంపీపీ రేసులో ఉన్న గంధవరం మాజీ సర్పంచ్, డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు గన్నవరం ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. చోడవరం టౌన్ ఎంపీటీసీలు కొరకు గూనూరు రాజు, గూనూరు రామకృష్ణ సతీమణి ధనలక్ష్మి, అల్లాడ భవాని, ఎడ్ల రమణమూర్తి, గాంధీగ్రామం ఎంపీటీసీ స్థానానికి టిడిపి సీనియర్ నాయకులు దాడి నాగ అప్పారావు సతీమణి వెంకట పద్మ, మాజీ ఎంపీపీ గాడి కాసులమ్మ, దందా గోవింద భార్య నాగమణి, గోవాడ ఎంపీటీసీ సిగ్మెంట్ కొరకు జనసేన పార్టీ తరపున బండి గోపి భార్య సంతోషిలక్ష్మి నామినేషన్ వేసారు. ఈ అభ్యర్థి వెంట చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి రామఅప్పారావు, గోవాడ మాజీ సర్పంచు, టిడిపి సీనియర్ నాయకులు ఏడువాక లక్ష్మణ్ కుమార్, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ఏడువాక అర్జున్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్.ఆర్.సి.పి ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు.

**- భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేసిన వర్రీ లక్ష్మి, పయిల సన్యాసమ్మ.**





**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పరవాడ ఎంపీటీసీ-1 అభ్యర్థిగా వర్రీ లక్ష్మి, ఎంపీటీసీ-2 అభ్యర్థిగా పయిల సన్యాసమ్మ తమ నామినేషన్లను ఘనంగా దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న అభ్యర్థులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ్ ప్రకాష్ కు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు, వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డాడ ప్రసాద్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పెందుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ల నాయకత్వం, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల అభ్యర్థన మేరకు వర్రీ లక్ష్మి, పయిల సన్యాసమ్మ ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్ఈసీ మెంబర్ పి.ఎస్. రాజు పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. భారీ ర్యాలీతో నామినేషన్ల కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జిల్లా అధికారి ప్రతినిధి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయకులు పయిల రామచంద్ర రావు, పయిల నాయుడు, పయిల పైడం నాయుడు, పయిల హరీష్, మండల ప్రధాన కార్యదర్శి పయిల రాధ కృష్ణ, పయిల అప్పారావు, పయిల అప్పలనాయుడు , పోతాల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, వర్రీ చిన్నోడు, రెడ్డి రామారావు, గండి వాసు, వై.సి.పి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపిక.









**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 23:** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాలు మేరకు అనకాపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అద్వర్యంలో పరవాడ మండలం పి . బోనంగి లో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో రైఫిల్ షూటింగ్ అండర్ -14, అండర్ -17, అండర్-19 బాలురు, బాలికలకు క్రీడా ఎంపికలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్, అనకాపల్లి సెక్రటరీ ఎస్.జి. ఎఫ్ ఎమ్. మురళీ మనోహర్ లు, మాజీ సెక్రటరీ ఎమ్. నాగేశ్వరావు ప్రారంభించిచారు. ఈ పోటీలకు 25 స్కూల్ ల నుండి సుమారు ఏనబై మంది వరకు పాల్గొన్నారు.ఈ పోటీలలో ప్రతిభకనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టును ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి ప్రకటించారు. ఈ పోటీలు నిర్వహించుకొనే అవకాశం కల్పించుటయే కాక క్రీడాకారులు వారి తల్లిదండ్రులకు ఆహార, వసతి సౌకర్యాలు కల్పించి నందుకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ యాజమాన్యంకు కృతజ్ఞతలు కార్యదర్శి తెలిపారు.

ఈ జట్టు ఎంపికలో ముఖ్య పాత్ర పోషించిన కోచ్ లు ఎస్. రామ్మోహన్, లోహిత్, రాజేష్, పర్యవేక్షునిగా విధులు నిర్వహించిన ఎస్ శ్రీనివాస్ లను ఎస్. జి. ఎఫ్ సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# చోడవరంలో 24 ఎంపీటీసీ సిగ్మెంట్లకు 156 నామినేషన్లు.

- **ఎన్నడూ లేనన్ని దరఖాస్తులు.**
- **అన్ని పార్టీల నుండి అభ్యర్థులు.**
- **రాత్రి 8 వరకు నామినేషన్లు దాఖలు.**

**చోడవరం, పెన్ సత్తా, అక్టోబర్23:** స్థానిక ఎన్నికలకు మండల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎన్నడూ లేని విధంగా చోడవరం మండలంలో ఉన్న 24 ఎంపీటీసీ సిగ్మెంట్లకు మొత్తం 156 నామినేషన్లు వేశారు. అధికార పార్టీ అయిన టిడిపి, జనసేన, బిజెపి నుండి ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైసీపీ నుండి ఎక్కువ మంది ఆశావహులు ఉండడమే కాకుండా నామినేషన్లు కూడా ఎక్కువ మంది దాఖలు చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.వినోద్ బాబుకు నామినేషన్లు అందజేశారు. భారీ ర్యాలీలుగా అభ్యర్థులు వచ్చి నామినేషన్లు వేశారు. ఈ నెల 21 న అనగా 7 నామినేషన్లు, 22 న 67 నామినేషన్లు వేయగా, ఆఖరి రోజు అయిన శుక్రవారం 82 నామినేషన్లు దాఖలు చేశారు. ఎక్కువ నామినేషన్లు రావడంతో అధికారులు సైతం ఆయా పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. దరఖాస్తులను పరిశీలించి స్వీకరించారు. ఇటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చోడవరం సీఐ పి.అప్పలరాజు తగిన ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ లు బి.నాగ కార్తీక్, బి.జోగారావు తమ సిబ్బందితో తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కార్యాలయానికి 100 ముందుగా భారీగా వచ్చిన అభ్యర్థుల మద్దతుదారులను నిలుపుదల చేసి అభ్యర్థితో పాటు ఒకరు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించారు. 24 ఎంపీటీసీల ఎన్నిక తర్వాత వారిలో ఒకరిని ఎంపీపీగా ఎన్నుకుంటారు. ఎంపీపీ రిజర్వేషన్ బీసీ జనరల్ కావడం, జడ్పిటిసి రిజర్వేషన్ జనరల్ కావడంతో పోటీ గట్టిగా ఉంది. ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వాళ్ళు చూసుకుంటున్నారు. రాజకీయ సమీకరణాలు ఎప్పటికప్పుడు మారుతూ వస్తున్నాయి. ఆ పీఠాలు ఎవరిని వరిస్తాయో చూడాలి మరి... అలాగే ఎంపీటీసీ లు గా పార్టీ నాయకులు ఎవరికి బీఫారం ఇస్తారో.... ఎవరెవరు గెలుస్తారో చూడాలి... ఎవరి ప్రయత్నం వాళ్ళు చేస్తున్నారు... ప్రజలతో ఉండడమే కాకుండా నాయకులను కలుస్తున్నారు...24 ఎంపిటిసి సెగ్మెంట్లకు 156 నామినేషన్లు వచ్చినా... స్క్రూట్ నీలో కొందరు తొలగిపోవడం, మరికొందరు పోటీ నుండి తప్పుకోవడం ( విత్ డ్రా ) అవడం జరుగుతుంది. విత్ డ్రా లు తర్వాత పోటీలో ఎవరెవరు ఉన్నారనేది ఖరారు అవుతుంది.









## మీ బిడ్డలా ఆదరించండి, ఆశీర్వదించండి గవర సోమశేఖర్.





**అగనంపూడి, పెన్ సత్తా, అక్టోబర్ 23:** జీవీఎంసీ కార్పొరేషన్ ఎలక్షన్ లో కార్పొరేటర్ కూటమి అభ్యర్థి అభ్యర్థి గవర సోమశేఖర్ నేడు పెదమడక గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తల సందడి మధ్య ఘనంగా ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్బంగా 102 వ వార్డు కూటమి అభ్యర్థి గవర సోమశేఖర్ ఇంటింటా తిరుగుతూ నన్ను మి బిడ్డలా ఆదరించాలని, ఆపై మీ బిడ్డలా ఆదరించండి ఆపై ఆశీర్వదించండి అని కూటమి అభ్యర్థి గవర సోమశేఖర్ విజ్ఞప్తి చేసారు. మీ అమూల్య మైన ఓటు కార్పొరేటర్గా నాకు, మేయర్ అభ్యర్థి గా డా. ముక్కా శ్రావణిని ఆశీర్వధించి గాజు గ్లాసు, సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదిస్తారని కోరారు. ఇప్పటి వరకు కనీవినీ ఎరగని రీతిలో 102 వ వార్డుని అభివృద్ధి పదంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు ఎదురుకుంటున్న సమస్యలు పై నాకు పూర్తి అవగాహనా ఉందని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లిన ఎనలేని ఆదరణ లభిస్తుందని, మీ ప్రేమ, మీ అభిమానం వెలకట్టలేనిదని అభివర్ణించారు. పెదమడక గ్రామ ప్రజల ఋణం తీర్చుకునే అవకాశం కల్గిందని మీ బిడ్డగా అది నా అదృష్టం అని పేర్కొన్నారు.. దారి పొడుగునా ప్రజాలు ఎదురుకుంటున్న సమస్యలు సోమశేఖర్ అడిగి తెలుసుకుంటున్నారు. ఈ ప్రచారంలో అడుగడుగునా జనం నీరజానాలు పలకుతున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు గంతకోరు అప్పారావు, అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, జనసేన నాయకులు పాముల వసంత్, బుదిరెడ్డి అప్పారావు, రాజా రత్నం, బిజెపి వార్డు అధ్యక్షులు కోసూరి తాతారావు, స్థానిక నాయకులు కరణం సన్నీ, గొట్ట్యాడా నగేష్, టిడిపి వార్డు మహిళా అధ్యక్షులు గీతా, టిడిపి మహిళలు, జనసేన వీరమహిళలు, బిజెపి మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో గూనూరు ఎర్ర అప్పలనాయుడు నామినేషన్.





**చోడవరం, పెన్ సత్తా, అక్టోబర్23**: కూటమి పార్టీ మద్దతుతో చోడవరం ఎంపీటీసీ 1 సెగ్మెంట్ అభ్యర్థిగా టిడిపి యూత్ నాయకులు గూనూరు ఎర్ర అప్పల నాయుడు భారీ ర్యాలీతో తరలివచ్చి నామినేషన్ వేశారు. స్థానిక చిన్న బజారు జంక్షన్ నుండి ర్యాలీ ప్రారంభించి చందక వీధి, లక్ష్మీదేవి పేట, ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ అభ్యర్థి వెంట రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు, చోడవరం ఎంపీపీ అభ్యర్థి గూనూరు మల్లు నాయుడు, మహిళా సంఘం నాయకురాలు గూనూరు కనకమహాలక్ష్మి, టిడిపి యూత్ నాయకులు సకురు కోటేశ్వర రావు, నౌడు సుధాకర్, పార్ధురాజు వర్మ, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్తిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి చిన్న, శ్రీకేశవ స్వామి ఆలయం చైర్మన్ పూసర్ల రవీంద్ర, బొబ్బిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 40వ వార్డులో టీడీపీ అభ్యర్థి నర్రావుల ఆదినారాయణ విస్తృత ప్రచారం



**భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు..వార్డులో పండుగ వాతావరణం**

**ధర్మవరం,అక్టోబర్ 23 (పెన్ సత్తా)**ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 40వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నర్రావుల ఆదినారాయణ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలను, వ్యాపారులను, ఓటర్లను నేరుగా కలుసుకుంటూ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో వార్డులో సందడి నెలకొంది.ప్రచారంలో భాగంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న నర్రావుల ఆదినారాయణ, తనకు అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.దీంతో 40వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పట్టణంలో రాజకీయ సందడి పెరిగింది.గత వైసీపీ పాలనలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులు ఓటర్లను కోరుతున్నాయి.40వ వార్డులో టీడీపీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది.

## సంపాదకీయం

### బలపడుతున్న విద్యార్థి ఉద్యమం

ఫ్రాన్స్ విద్యార్థి ఉద్యమం తగ్గుముఖం పట్టకపోగా, బలపడుతోంది, సమాజంలోని ఇతర వర్గాల ప్రత్యక్ష, పరోక్ష మద్దతుతో విస్తరిస్తోంది. స్కూళ్ళ స్థితిగతులను మెరుగుపరచాలంటూ మొదలైన నిరసనలకు తోడుగా పెరుగుతున్న ఇంధన ధరలు, క్షీణిస్తున్న ప్రజాసేవలు, ఖరీదవుతున్న ఇళ్ళు ఇత్యాది పలు సమస్యలు ఈ నిరసనలకు ఆజ్యంపోస్తున్నాయి. పారిస్ సహా అనేకనగరాల్లో విధ్వంసకాండ, లూటీలు సాగుతూ, వారసత్వ సంపదగా ఫ్రాన్స్ సగర్వంగా చెప్పుకొనే పలు అద్భుతమైన భవనాలు సైతం తగలబడిపోవడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. కార్మికసంఘాలు, రైతులు, సామాన్యప్రజలు కూడా వచ్చిచేరడంతో, కేవలం నెలరోజుల్లో ఈ ఆందోళన స్వరూపమే మారిపోయింది. అత్యంత కర్కశంగా ఈ నిరసనలను అణచివేయబోతున్నానంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు చేస్తున్న హెచ్చరికలతో మరింత హింసాయుతమైన పరిణామాలు చూడవలసి రావచ్చు.

ఫ్రాన్స్‌లో విధ్వంసానికి వలసదారులే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు యూరప్‌లోని చాలా దేశాల నాయకులకు సమధికోత్సాహాన్నిచ్చాయి. 'ఫ్రాన్స్ తగలబడుతోంది.. పూర్తిభిన్నమైన మరో ప్రపంచం నుంచి, గుండెలనిండా ద్వేషాన్ని నింపుకున్న వారి వలసలు, ఒకప్పుడు గొప్పగా వెలిగిన ఈ దేశాన్ని ముక్కలు చేశాయి. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా, సరిహద్దులు మూసివేయండి, మీ దేశాన్ని కాపాడుకోండి' అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మధ్యంతర ఎన్నికల్లో ఉభయసభల్లోనూ ఉన్న ఆ కాస్త మెజారిటీ కూడా రిపబ్లికన్ పార్టీ కోల్పోనుందన్న సంకేతాల నేపథ్యంలో, ఫ్రాన్స్ దారుణపరిస్థితులను చూపి అమెరికా జనాన్ని రెచ్చగొట్టడం ట్రంప్‌కు అవసరం. అమెరికా ఘనమైన వారసత్వాన్ని కాపాడి, దానిని గ్రేట్ ఎగైన్ చేయడానికే తాను వలసలను అడ్డుకుంటున్నాననీ, లేనిపక్షంలో మనమూ ఫ్రాన్స్‌లాగా కూలిపోతామని ఆయన సూచిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం ఐరోపా సరిహద్దులను తెరవడానికి పాశ్చాత్య ఉదారవాదులు కారణమనీ, మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌ను డెమోక్రాట్లు కనుక కైవసం చేసుకుంటే, ఫ్రాన్స్‌కు పట్టిన దుర్గతే తమకూ పడుతుందని అమెరికన్ ఓటర్లు గుర్తించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సలహా ఇచ్చారు.

ఫ్రాన్స్ ఎంతో ఉదారంగా వలసలను అనుమతించడమే ఈ మహాఘోరానికి కారణమన్న రీతిలో యూరప్‌లోని ట్రంప్ తరహా నాయకులంతా వ్యాఖ్యలు చేస్తున్నారు. వలసలు ఒక్కటే ఫ్రాన్స్ తగలబడటానికి కారణమా? అన్న ప్రశ్నను అటుంచితే, ఫ్రాన్స్‌తో పాటు ఎన్నికలు జరగబోతున్న స్పెయిన్, ఇటలీ, పోలాండ్, గ్రీస్‌లలో వలసవ్యతిరేక వాదనలతో మితవాదులు రాజకీయంగా లబ్ధిపొందేందుకు తెగ ప్రయత్నిస్తున్నారు. యూరప్ అంతటా ఆయాదేశాల్లో అశాంతికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రజాసమస్యలన్నీ వెనక్కుపోయి, వలసలు, మతం చుట్టూ విమర్శలు ప్రధానంగా సాగుతున్నాయి. కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ ఈ హింసకు కారణమనీ, దీనివెనుక ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్ ఉన్నదంటూ మరికొందరు కుట్రసిద్ధాంతాలు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశంలో సీజేపీ ఉద్యమాలకూ, ఫ్రాన్స్ విద్యార్థి నిరసనలకూ మధ్య ఆశయాల్లో ఆదర్శాల్లో గల పోలికలను పక్కనబెట్టి ఇదంతా ఐదుఖండాల్లో, యాభైఐదుకుపైగా సంస్థల సమన్వయంతో సాగుతున్న అంతర్జాతీయ కుట్ర అని ఒక అమెరికన్ చానెల్ వాదిస్తోంది. ఇరాన్‌తో ఎడతెగని యుద్ధం చేస్తూ ఇంధనం, ఎరువుల కొరతకు కారణమై ప్రపంచాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టినవారే ఈ తరహా ఆందోళనల వెనుక విచ్ఛిన్నకరశక్తులున్నాయని ప్రచారం చేయడం విచిత్రం.

ఫ్రాన్స్‌లో మరో ఆర్నెల్లలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నందున ఈ అల్లర్లు కచ్చితంగా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. పలుసర్వేల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న పచ్ఛిమితవాద నేషనల్ ర్యాలీ నాయకురాలు మెరినే లీపెన్‌కు ఇవి మరింత లబ్ధిచేకూర్చవచ్చు.

భారతదేశంలో వివిధరాష్ట్రాల్లో అత్యంత దుర్భరమైన స్థితిలో ఉన్న స్కూళ్ళ చిత్రాలను సీజేపీ నాయకులు కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్‌లోనూ దాదాపు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. సగానికిపైగా స్కూళ్ళు అరవైయేళ్ళకు పైబడినవే. టీచర్ల కొరత, కారుతున్న పైకప్పులు, కిటకిటలాడుతున్న తరగతి గదులతో ఫ్రాన్స్‌లో సైతం బడులు కడుదయనీయస్థితిలో ఉన్నాయన్నది వాస్తవం. నిరసనకారుల డిమాండ్లలో అత్యధికం సరైనవేనని అంగీకరిస్తూనే, పరిష్కారాలు చూపడం కాక, ఉద్యమాన్ని కఠినంగా అణచివేస్తానని మేక్రాన్ ప్రతిజ్ఞలు చేయడం విచిత్రం.

## రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం..

### - సహకరించిన నాయకులు, కార్యకర్తలకు గుండ్లమడుగు జయలక్ష్మి కృతజ్ఞతలు



రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గుండ్లమడుగు జయలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి తరఫున రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా తనను ఎంపిక చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీనియర్ టీడీపీ నాయకుడు గుండ్లమడుగు శ్రీనివాసులు సతీమణి అయిన జయలక్ష్మికి రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం లభించడంతో ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ టీడీపీ నాయకుడిగా గుండ్లమడుగు శ్రీనివాసులు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. తనపై నమ్మకం ఉంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని జయలక్ష్మి పేర్కొన్నారు. అలాగే రాప్తాడు ప్రాంతంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచి సహకరించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను అభ్యర్థిగా ఎంపిక చేయడంలో సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని గౌరవిస్తూ, వారి సహకారాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని తెలిపారు. తన అభ్యర్థిత్వానికి సహకరించిన వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గుండ్లమడుగు జయలక్ష్మి స్పష్టం చేశారు.

## పద్మశ్రీ నుండి హిల్లరీ రోధం క్లింటన్ పురస్కారం వరకూ.. రీమా నానావతి

రీమా నానావతి 42 ఏళ్ల సేవా జీవితంలో అధిగమించిన మైలురాళ్లు ఎన్నో. 'పద్మశ్రీ' నుంచి తాజాగా 'హిల్లరీ రోధమ్ క్లింటన్ పురస్కారం' వరకూ పలు గౌరవాలను అందుకున్న రీమా... "నాకు ధైర్యం, బలం, స్ఫూర్తి భారతీయ గ్రామీణ మహిళలే" అంటున్నారు.

అవి 'సేవ' (సెల్ఫ్ ఎంప్లాయ్డ్ ఉమెన్ అసోసియేషన్) గ్రామీణ విభాగంలో రీమా నానావతి కార్యకర్తగా చేరిన తొలి రోజులు. గుజరాత్‌లో కరువు బారిన పడిన గ్రామాల్లో 'సేవ' తరఫున ఆమె సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటి దృశ్యాలు ఇప్పటికీ కళ్ళముందు కదులుతున్నాయంటారు రీమా. "పొద్దుటి నుంచి సాయంత్రం వరకూ ఎండలో కష్టపడి పని చేసిన మహిళలు... ఇళ్ళకు వెళ్ళడానికి బదులు ఊరి చివరకు వెళ్ళి, అక్కడ తుప్పల్లో కొన్ని మొక్కల కోసం వెతికేవారు. ఆ మొక్కల కింద ఉన్న చిన్న దుంపలను తీసుకొనేవారు. రాత్రి చీకటిలోనే ఇళ్ళకు వెళ్ళి, ఆ దుంపలను కడిగి, తరిగి, ఉడికించుకొని తినేవారు. రోజంతా అదే వారికి ఆహారం అనే నిజం నన్ను తీవ్ర వేదనకు గురి చేసింది" అని గుర్తు చేసుకుంటారామె. రీమా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పుట్టి పెరిగారు. ఆమె తాతల్లో ఒకరైన మహేంద్రరాయ్ నానావతి సుప్రసిద్ధ న్యాయవాది. మహాత్మాగాంధీ ఏర్పాటు చేసిన 'మహూర్ మహాజన్ సంఘ్' (టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్–టీఎల్‌ఏ) తరఫున పని చేశారు. మరో తాత శ్యామ్‌ప్రసాద్ వాసుదేవ అదే సంస్థకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. తన కుటుంబానికి గాంధేయవాదం, సేవా నేపథ్యం ఉన్నప్పటికీ... ఇరవై ఏళ్ళు దాటేవరకూ సామాజికమైన అవగాహన తనకు చాలా తక్కువని అంటారు రీమా. "మేము అయిదుగురు అక్కచెల్లెళ్ళం. బయటికి వెళ్తే స్నేహితులు, రెస్టారెంట్లు... జీవితం చాలా హాయిగా గడిచిపోయేది. పట్టణాల్లో పుట్టిన చాలామంది పిల్లల్లా... దేశంలోని పేదరికం గురించి కానీ, గ్రామీణ ప్రజలు మనుగడ కోసం సాగించే పోరాటం గురించి కానీ నాకు ఏమాత్రం తెలీదు" అని చెప్పారామె. మైక్రోబయాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాక... జర్మనీలో ఉద్యోగం చేయాలనేది అప్పట్లో ఆమె ఆలోచన. దానికోసం జర్మన్ నేర్చుకున్నారు. ఈలోగా సివిల్స్ మీద ఆమె దృష్టి పడింది. పట్టుదలగా చదివి... యుపీపీఎస్సీ పరీక్షను క్లియర్ చేశారు. ఐఏఎస్ అకాడమీలో చేరడానికి కాస్త సమయం ఉంది. ఈలోగా రీమా చదివిన కథనం ఆమె కథను మరోవైపు నడిపించింది. అహ్మదాబాద్‌లో వ్యర్థాల సేకరణకు 'సేవ' సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి ఒక పత్రికలో చదివిన రీమా... తను ఆ సంస్థను సందర్శించి, వారు చేస్తున్న సేవలను స్వయంగా చూడాలనుకుంటున్నానని ఆ సంస్థ నిర్వాహకులకు ఒక లేఖ



రాశారు. "ఐఏఎస్ ట్రైనింగ్‌కు వెళ్ళడానికి కొన్ని రోజుల ముందు... 'సేవ' నుంచి పిలుపు వచ్చింది. వారి ప్రధాన కేంద్రానికి రావచ్చునని, ఆసక్తి ఉంటే... వారి గ్రామీణ విభాగంలో పని చేయవచ్చని సూచించారు. జీతాన్ని కూడా ఆఫర్ చేశారు. దాని గురించి చాలా ఆలోచించాను. ఆ సమయంలో గుజరాత్‌లో కరువు చాలా తీవ్రంగా ఉంది. 'సేవ' నిర్వహించే సహాయక చర్యల్లో నేను పాల్గొనాల్సి ఉంటుంది. జీతం అంత ఎక్కువ కాదు. పని కూడా కష్టమే. కానీ ఐఏఎస్ కావడం కన్నా... అందులోనే నాకు సార్థకత కనిపించింది. 'ఒక ఏడాది చేసి చూద్దాం' అనుకున్నాను. వారి ఆఫర్‌ను అంగీకరిస్తూ ఉత్తరం రాశాను" అని చెప్పారు రీమా. గుజరాత్‌లో బాగా వెనుకబడిన ప్రాంతమైన బనస్కాంతాలోని రాధాపూర్‌లో... సేవా కార్యకర్తగా కొత్త ప్రయాణాన్ని 1984లో ఆమె ప్రారంభించారు. "అక్కడ నీటి, విద్యుత్ సరఫరాలు అస్తవ్యస్థంగా ఉండేవి. తిండి కూడా సరిగ్గా దొరికేది కాదు. నీటి కాలుష్యం వల్ల చర్మం మీద దద్దుర్లు, తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చేవి. ఎండ తీవ్రతను తట్టుకోలేకపోయేదాన్ని. వారంలో ఆరు రోజులు అక్కడ పని చేసి... వారాంతాల్లో అహ్మదాబాద్ వెళ్ళేదాన్ని. అక్కడ నా స్నేహితుల సౌకర్యవంతమైన జీవనం చూసి... 'నేను దీన్ని ఎందుకు ఎంచుకున్నాను?' అనిపించేది" అంటారు రీమా. మరోవైపు గ్రామస్తులతో ఆమె మమేకమయ్యారు. క్రమంగా వీకెండ్స్‌లో, పండుగల్లో వారితో గడపడం ఆరంభించారు. పూట గడవక కటకటలాడే వారి కష్టాలు చూసి చలించిపోయారు. ఏడాది పూర్తయ్యాక కూడా... 'సేవ'లోనే కొనసాగాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఐఏఎస్ ఆలోచనను పూర్తిగా పక్కన పెట్టారు. 'సేవ' వ్యవస్థాపకురాలు, 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత ఇలా భట్ నేతృత్వంలో... గ్రామీణ ప్రాంతాల్లో నీటి వసతిని పెంచడం కోసం సమగ్ర నీటి సరఫరా ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. మహిళల ఉపాధి కోసం పలు పథకాలను అమలు చేశారు. మహిళా సంఘాలను ఏర్పాటు చేసి... నిర్ణయాధికారం వారికే ఉండేలా చర్యలు చేపట్టారు. తన నిబద్ధతతో, కార్యదీక్షతో... 'సేవ'లో అంచలంచెలుగా ఎదిగారు. 1999లో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గుజరాత్ ప్రభుత్వం, అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి (ఐఎ?ఫఏడి)లతో కలిసి 2001లో గుజరాత్ భూకంప బాధితుల కోసం, వారి కుటుంబాల కోసం రీమా చేపట్టిన 'జీవిక' ప్రాజెక్ట్ కొన్ని లక్షల మందికి కొత్త జీవితాన్ని అందించింది. అలాగే 2002లో గుజరాత్ అల్లర్ల బాధితుల కోసం ఆమె రూపొందించిన 'శాంత' ప్రాజెక్ట్ కూడా మన్ననలు అందుకుంది. అలా ఆమె సారథ్యంలో ఎన్నో ప్రాజెక్టులు విజయవంతంగా అమలయ్యాయి. రీమా సేవలకు గుర్తింపుగా 2013లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ అవార్డు'తో ఆమెను సత్కరించింది. ప్రస్తుతం 'సేవ'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రీమా నేతృత్వంలో ఆ సంస్థ మన దేశంలో తెలంగాణ సహా 20 రాష్ట్రాల్లో పని చేస్తోంది. దాదాపు అయిదువేల స్వయం సహాయక సంఘాలు, 160కి పైగా సహకార సంఘాలు, దాదాపు 20 ఆర్థిక సమాఖ్యలతో ఇది విస్తరించింది. సుమారు 38 లక్షల మంది అసంఘటిత రంగ మహిళా కార్మికులు దీనిలో సభ్యులుగా ఉన్నారు. చేతివృత్తులు, గృహోపకరణాలు, దుస్తులు... ఇలా ఎన్నో ఉత్పత్తుల తయారీలో మహిళలకు శిక్షణ, ఉపాధి, స్థిరమైన ఆదాయం కల్పించడానికి ఎన్నో పథకాలను సేవా ద్వారా ఆమె అమలు చేస్తున్నారు. "కార్మికులుగా, మహిళలుగా వారి అవసరాలను నెరవేర్చడం, వారి సాధికారతకు దోహదపడడం మా లక్ష్యం" అని చెబుతున్న రీమా... ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, భూటాన్ దేశాల్లో భూకంప బాధితులైన మహిళల పునరావాసం ఉపాధి కోసం కృషి చేశారు. ప్రపంచ బ్యాంక్ సహా అనేక అంతర్జాతీయ సంస్థల సలహా మండళ్ళలో సభ్యురాలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలే 'హిల్లరీ రోధమ్ క్లింటన్' పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. "నేను యాదృచ్ఛికంగా ప్రవేశించిన 'సేవ' సంస్థే ఇప్పుడు నాకు సర్వస్వం. 'సేవ' వ్యవస్థాపకురాలు ఇలా భట్ నన్ను ఎంతో ప్రోత్సహించారు. అదే ప్రోత్సాహాన్ని ఆమె కుమారుడు, నా భర్త మిహిర్ భట్ అందిస్తున్నారు. మాకు ఇద్దరు అబ్బాయిలు. వారు కూడా సేవలో భాగస్వాములయ్యారు. ఇన్నేళ్ళుగా నన్ను నడిపిస్తున్నది గ్రామీణ మహిళలే. నాలోని సృజనాత్మకత, ధైర్యం, శక్తి... అంతా వారి చలువే" అంటారు 62 ఏళ్ళ రీమా.

## కుగ్రామం నుంచి అంతర్జాతీయ క్రికెట్ వరకు.. 30 ఏళ్ల స్మృతి ప్రయాణం

భారత మహిళల క్రికెట్ ఇప్పటివరకు అందించిన అత్యుత్తమ క్రీడాకారిణుల్లో ఒకరు స్మృతి మంధాన. ఇది క్రికెట్ పండితుల మాట. టెస్టులు, వన్డేలు, టీ20లు... ఫార్మాట్ ఏదైనా అందులో ఇట్టే ఒదిగిపోయి... జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇవ్వడం అలవాటుగా మార్చుకుంది ఈ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాట్స్‌వుమన్. తొమ్మిదేళ్లకే మహారాష్ట్ర అండర్-15 జట్టుకు ఎంపికై, పదకొండేళ్లకు అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్న స్మృతి పుట్టింది ముంబయిలో. ఆమె తండ్రి శ్రీనివాస్ మంధాన, సోదరుడు శ్రావణ్ కూడా జిల్లా, రాష్ట్ర స్థాయి క్రికెటర్లే. తల్లి స్మిత గృహిణి. శ్రీనివాస్ ఒకప్పుడు కెమికల్ డిస్ట్రిబ్యూటర్. స్మృతికి రెండేళ్లప్పుడు ఆమె కుటుంబం ముంబయి నుంచి మహారాష్ట్ర మాధవ్‌నగర్ శివార్లలోని సంగ్లీకి మారింది. చిన్నప్పటి నుంచీ అన్నయ్య మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించిన ఆమె... ఆటపై మక్కువ పెంచుకుంది. తరువాత అతనితో కలిసి సాధన చేసింది. పేపర్లలో వచ్చిన అతని మ్యాచ్ క్లిప్పింగ్స్‌ను కట్ చేసి భద్రపరుచుకునేది. 'ఒక రోజు నేను కూడా ఇలానే పరుగులు సాధిస్తాను. అన్నయ్యతో కలిసి నెట్స్‌కు వెళతానని చెప్పినప్పుడు మా నాన్న ఎప్పుడూ వద్దనలేదు' అంటూ ఓ సందర్భంగా గుర్తుచేసుకున్న స్మృతి వాస్తవానికి కుడిచేతి వాటం క్రీడాకారిణే. కానీ ఆమె తండ్రి తన బిడ్డను ఎడమచేతి వాటం బ్యాట్స్‌వుమన్‌గా తీర్చిదిద్దాలనుకున్నారు. అలా ఆయన నేతృత్వంలో ఆమె లెఫ్ట్‌హ్యాండర్‌గా సాధన చేస్తూ వచ్చింది. సంగ్లీ చింతామణ్‌రావ్ కాలేజీలో కామర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఈ స్టార్ ఓపెనర్ 2013లో లిస్ట్-ఎ అండర్-19 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి, ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. అది మొదలు స్మృతి రికార్డులు తిరగరాస్తూ... భారత జట్టు తలుపు తట్టింది. అదే ఏడాది భారత టీ20, వన్డే జట్టుకు ఎంపికైంది. బంగ్లాదేశ్‌తో టీ20 ద్వారా తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడే సమయానికి ఆమె వయసు 16 సంవత్సరాలు. "నేను మొదటిసారి భారత జట్టుతో కలిసినప్పుడు అక్కడి ఆటగాళ్లను, సహాయక సిబ్బందిని, కోచ్‌లను చూడటం ఒక గొప్ప అనుభూతినిచ్చింది. డ్రెస్సింగ్‌రూమ్‌లోకి అడుగుపెట్టినప్పుడు భయమేసింది. అప్పుడు ఝులన్ గోస్వామి నా దగ్గరకు వచ్చి... 'ప్రతిఒక్కరికీ ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది. ఇది చాలా సాధారణం' అని చెప్పింది. అప్పుడు తను నా రూమ్‌మేట్. ఎన్నో విషయాల్లో అండగా నిలిచింది. ఇప్పుడు నేను కూడా జట్టులోకి ఎవరైనా కొత్త క్రీడాకారిణి వచ్చినప్పుడు, వారితో మాట్లాడి, భయం పోగొట్టి, సౌకర్యంగా ఉండేలా చూసుకొంటున్నాను" అంటుంది ఈ స్టార్ ఓపెనర్.

కెరీర్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌ల్లో స్మృతి ఓవర్‌సైజ్‌డ్ బ్యాట్‌తో బరిలోకి దిగింది. ఆ బ్యాట్‌కు ఒక ప్రత్యేకత ఉంది. క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ సంతకం చేసి ఇచ్చిన బ్యాట్ అది. "అన్నయ్య రాహుల్ సర్‌ను కలిసి ఒక బ్యాట్ ఇవ్వగలరా అని అడిగాడు. ఆయన నా పేరుతో సంతకం చేసి ఇచ్చారు. నా



కోసం అన్నయ్య ఆ బ్యాట్ తీసుకున్నాడు. దాన్ని ఒక మెమరీగా దాచుకొందామని అనుకున్నాను. కానీ చేతిలోకి తీసుకోగానే బ్యాలెన్స్ అద్భుతంగా అనిపించింది. దాంతో ఆడటం మొదలుపెట్టాను" అంటూ చెప్పుకొచ్చిన స్మృతి ఆ బ్యాట్‌తోనే గుజరాత్‌తో జరిగిన అండర్-19 మ్యాచ్‌లో 150 బంతుల్లో 224 పరుగుల రికార్డు స్కోరు చేసింది. 2014లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి టెస్ట్ ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో 22, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు చేసి జట్టు చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించింది. నాటి నుంచి భారత జట్టులో స్మృతి విలువైన సభ్యురాలిగా మారింది. మాజీ కెప్టెన్, ఆరాధ్య క్రికెటర్ మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్‌లతో పాటు భారత బ్యాటింగ్‌కు మూల స్తంభం అయింది. అన్ని ఫార్మాట్లలో కలిపి అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో పది వేలకు పైగా పరుగులు సాధించింది. వీటిల్లో 18 సెంచరీలున్నాయి. మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలోనూ సెంచరీలు చేసిన తొలి భారత మహిళ కూడా. ఎన్నో ఏళ్ల నుంచి స్మృతి భారత మహిళా జట్టు కెప్టెన్ రేసులో పోటీపడుతోంది. జట్టుకు అద్భుతమైన ఆరంభాన్నిస్తూ, ఆపద సమయాల్లో ఆదుకొంటూ తనదైన ముద్ర వేసింది. వాస్తవానికి సారథ్య బాధ్యతలు ఆమెకు అప్పగించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. కానీ బీసీసీఐ హర్మన్‌ప్రీత్‌ను కొనసాగిస్తూ వచ్చింది. ఆసియా కప్‌కు ముందు 'మీరు కెప్టెన్సీ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగిన ప్రశ్నకు 'సిద్ధమే'నని సమాధానం ఇచ్చింది స్మృతి. గత సంవత్సరం స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్ గెలిచిన తరువాత కెప్టెన్సీ మార్పు ఉంటుందని అందరూ భావించారు. కానీ నిరాశే ఎదురైంది. ఎట్టకేలకు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన అనంతరం సారథ్య బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్టు హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రకటించింది. దాంతో స్మృతికి పగ్గాలు అప్పగిస్తున్నట్టు సెలక్షన్ కమిటీ వెల్లడించింది. ఎన్నాళ్లో వేచిన ఉదయం ఇన్నేళ్లకు ప్రసరించింది. జట్టులో అందరికంటే మెరుగ్గా రాణిస్తున్నా, ప్రతిభకు కొదవ లేకపోయినా స్మృతికి సుదీర్ఘ కాలం నిరీక్షణ తప్పలేదు. ఇదే ఆమెను అసహనానికి గురి చేసింది. వ్యక్తిగతంగా కూడా స్మృతి ఊహించని సమస్యలు ఎదుర్కొంది. ప్రేమించిన వ్యక్తితో జీవితాన్ని పంచుకోవాలని తపించినా... చివరకు ఆ బంధం అర్ధంతరంగా ముగిసింది. కానీ ఆ ప్రభావం ఆటపై పడకుండా ఎంతో పరిణతితో వ్యవహరించింది స్మృతి. నేడు భారత జట్టు సారథిగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న ఆమె మరిన్ని చిరస్మరణీయ విజయాలను అందించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. దశాబ్దానికి పైగా భారత మహిళల క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన స్మృతి ఎన్నో పురస్కారాలు అందుకుంది. నాలుగుసార్లు ఐసీసీ 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. "నాకు తొమ్మిదేళ్లప్పుడు నాకంటే నాలుగైదు ఏళ్లు పెద్దవాళ్లయిన అబ్బాయిలతో కలిసి క్రికెట్ ఆడేదాన్ని. వాళ్ల బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొనగలిగాను. అది చూసి మా నాన్న నన్ను సెలక్షన్ ట్రయల్స్‌కు తీసుకువెళ్లాలని అనుకున్నారు. మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహించడం మొదలుపెట్టాక... మిథాలీరాజ్, ఝులన్ గోస్వామి గురించి విన్నాను. నేను కూడా ఈ గొప్ప క్రీడాకారులతో కలిసి భారత జట్టుకు ఆడగలనని అనిపించేది" అంటూ నాటి రోజులు గుర్తు చేసుకున్న స్మృతి... పట్టుదల, అంకితభావంతో అనుకున్నది సాధించింది.

# బౌలర్లపైనే బెంగ..
# నేడు న్యూజిలాండ్‌తో భారత్ రెండో టీ20

క్రైస్ట్‌చర్చ్ : తమ బ్యాట్ పవర్‌తో తొలి మ్యాచ్‌లో రికార్డు టార్గెట్‌ను ఛేజ్ చేసి న్యూజిలాండ్‌పై అద్భుత విజయం అందుకున్న భారత్ రెండో పోరుకు సిద్ధమైంది. శనివారం జరిగే రెండో టీ20లోనూ గెలిచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ముందంజ వేయాలని చూస్తోంది. అయితే, తొలి పోరులో రికార్డు స్థాయి లక్ష్యాన్ని ఛేదించినప్పటికీ.. బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నాలుగేండ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చిన సీనియర్ పేసర్ భువనేశ్వర్ తన లయను అందుకోవాల్సి ఉంది. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి వికెట్లేమీ పడగొట్టలేకపోయాడు. పవర్ ప్లేలో కివీస్ ఓపెనర్లు అలెన్, టిమ్ సిఫర్ట్ చెలరేగిపోవడంతో భారత పేసర్లు ఒత్తిడికి గురయ్యారు. స్పిన్నర్ అక్షర్ కూడా భారీగా పరుగులు సమర్పించుకోవడంతో, కెప్టెన్ శ్రేయస్ బౌలింగ్ ప్రణాళికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇక, తొలి మ్యాచ్‌లో గాయపడిన ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో 15 ఏండ్ల యువ సంచలనం సూర్యవంశీ ఓపెనర్‌గా



తుది జట్టులోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. ఫామ్‌లో ఉన్న శాంసన్ మూడోనంబర్‌లో, తిలక్ ఐదో స్థానంలో ఆడనున్నారు.

## ఆసియా పారా క్రీడల్లో భారత్ సరికొత్త చరిత్ర.. 114 పతకాలతో రికార్డు!

ఆసియా పారా క్రీడల్లో భారత అథ్లెట్లు సరికొత్త చరిత్ర సృష్టించారు. జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగిన ఈ పోటీల్లో భారత్ మొత్తం 114 పతకాలు సాధించింది. ఇందులో 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్యాలు ఉన్నాయి. గత ఆసియా పారా క్రీడల్లో 108 పతకాలను సాధించగా.. ఈసారి ఆ రికార్డును అధిగమించి, భారత్ తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేయడం విశేషం. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. అయితే, దక్షిణ కొరియా ప్రదర్శనను బట్టి తుది ర్యాంకులో మార్పు ఉండే అవకాశం ఉంది.

**చివరి రోజూ పతకాల వేట**

పోటీల చివరి రోజున భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేశారు. పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ ఆంటిల్ 72.46 మీటర్ల దూరం విసిరి స్వర్ణం సాధించాడు. ఇదే విభాగంలో మహేంద్ర గుర్జర్ రజతం, సందీప్ సర్గర్ కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల క్లబ్ త్రో ఎఫ్51 విభాగంలో ప్రణవ్ సూర్మా 32.87 మీటర్లతో ఆసియా పారా క్రీడల రికార్డు నెలకొల్పి స్వర్ణం సాధించాడు. ఈ పోటీల్లో అతడికి




ఇది రెండో స్వర్ణం. ధరంబీర్ కాంస్య పతకంతో సత్తా చాటాడు. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్40/ఎఫ్41 విభాగంలో నవదీప్ సింగ్ 42.55 మీటర్ల దూరం విసిరి కాంస్యం సాధించాడు. పురుషుల 100 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 11.67 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం గెలుచుకున్నాడు. అంతకుముందు 400 మీటర్ల టీ44 విభాగంలో స్వర్ణం సాధించిన సందీప్.. ఈ పోటీల్లో రెండో పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.

**బ్యాడ్మింటన్‌లోనూ మెరుపులు**

పారా బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు కీలక విజయాలు అందించారు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్లో నితేశ్ కుమార్ 21-18, 21-16తో సహచరుడు ప్రమోద్ భగత్‌పై గెలిచి స్వర్ణం సాధించాడు. ఇదే పోటీలో ప్రమోద్‌కు రజతం దక్కింది. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4 విభాగంలో నవీన్ శివకుమార్ 21-9, 21-17తో ఇండోనేసియాకు చెందిన ఫెర్డీ సెటియావాన్‌ను ఓడించి స్వర్ణం గెలుచుకున్నాడు. మహిళల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, మానసి జోషి జోడీ 21-16, 21-13తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సియా, జియావో జుజియాన్ జంటను ఓడించి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, నితేశ్ కుమార్ జోడీ రజతంతో సరిపెట్టుకుంది.

**షూటింగ్‌లో మోనా అగర్వాల్ స్వర్ణం**

మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఎస్‌హెచ్1 విభాగంలో మోనా అగర్వాల్ ప్రపంచ రికార్డు ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించింది.

## స్పోర్ట్స్

# ప్రతికా వందనం.. మెరిసిన శ్రీచరణి

### తొలి వన్డేలో భారత్ ఘన విజయం





**వడోదర:** ప్రతికా రావల్ (100 నాటౌట్) అజేయ శతకానికి తోడు తెలుగమ్మాయి శ్రీచరణి (4/23) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో సత్తా చాటడంతో జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత మహిళల క్రికెట్ జట్టు ఘన విజయంతో ఆరంభించింది. శుక్రవారం జరిగిన తొలి పోరులో 9 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది. షఫాలీ వర్మ (33 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 64 నాటౌట్) కూడా దంచికొట్టడంతో జింబాబ్వే ఇచ్చిన 198 పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 27.1 ఓవర్లలో ఒకే వికెట్ కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ స్మృతి మంధాన (32)తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన ప్రతికా ఓపెనర్‌గా వచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా గ్రౌండ్ షాట్లతో హోరెత్తించింది. తొలి వికెట్‌కు 94 పరుగులు జోడించిన తర్వాత మంధాన ఔటవగా.. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన షఫాలీ టీ20 స్టయిల్లో విజృంభించింది. భారీ షాట్ల తో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడటంతో టార్గెట్ ఇట్టే కరిగిపోయింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆతిథ్య బౌలర్ల దెబ్బకు 49.5 ఓవర్లలో 197 పరుగులకే ఆలౌటైంది. బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలించిన పిచ్‌పై భారత బౌలర్లు కట్టుదిట్టమైన ప్రదర్శన చేశారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణితో వరుస వికెట్లతో ప్రత్యర్థి నడ్డి విరిచింది. క్రాంతి గౌడ్ (3/42), దీప్తి శర్మ (2/44) కూడా రాణించారు. జింబాబ్వే బ్యాటర్లలో బెలోవెడ్ బిజా (62) అర్ధశతకంతో పోరాడింది. ప్రతికాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. రెండో వన్డే ఆదివారం జరగనుంది.

# ఆరెంజ్ మూవీలోని ఒక్క సీన్ తీసుకొని సినిమా చేసిన యంగ్ డైరెక్టర్...సూపర్ హిట్ అయిందిగా..



పాలక్ తివారీ పర్పుల్ డే లుక్ అందరినీ ఆకట్టుకుంది

తెలుగు సినిమా ఇండస్ట్రీ సక్సెస్ ఫుల్ గా ముందుకు దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఇండియా వైడ్ గా మన హీరోలకు ఉన్న క్రేజ్ నెక్స్ట్ లెవెల్ అనే చెప్పాలి. రామ్ చరణ్ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆరెంజ్' సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. మగధీర తర్వాత వచ్చిన సినిమా కాబట్టి ఈ మూవీ మీద భారీ హైప్ ఉండటంతో ఈ మూవీ ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయింది. మొత్తానికైతే ఈ సినిమా రిజల్ట్ తేడా కొట్టడంతో బొమ్మరిల్లు భాస్కర్ మీద తీవ్రమైన విమర్శలైతే వచ్చాయి. అప్పట్లో ఈ సినిమా ఫ్లాప్ అయినప్పటికి ఇప్పుడు మాత్రం కల్ట్ క్లాసిక్ సినిమాగా చెబుతున్నారు. రీ రిలీజ్ చేసినప్పుడు ఈ సినిమాని చూడడానికి యావత్ తెలుగు సినిమా ప్రేక్షకులంతా ఇంట్రెస్ట్ చూపించారు. మొదట మూవీ రిలీజ్ అయినప్పుడు ఆ టైమ్ లో ఉన్న ప్రేక్షకుల మైండ్సెట్ కి రీచ్ అవ్వలేదు. కానీ ఇప్పుడున్న జనరేషన్ కి ఈ సినిమా పర్ఫెక్ట్ గా మ్యాచ్ అయింది అంటూ చాలామంది సినీ విమర్శకులు సైతం కామెంట్లు చేయడం విశేషం...

**ఒక్క సీన్ తో సినిమానే వచ్చిందా**

ఆరెంజ్ సినిమాలో ఫోన్స్ ఎక్స్ఛేంజ్ చేసుకోవడం మీద ఒక సీన్ ఉంటుంది. అప్పట్లో ఫోన్ యూజ్ ఎక్కువగా లేదు. కాబట్టి ఆ ఫోన్ ఇచ్చే సీన్ పెద్దగా ఎఫెక్టివ్ గా అనిపించలేదు. కానీ ఇప్పుడున్న జనాలు ఫోన్ కి ఎక్కువగా అడిక్ట్ అయిపోయారు. ఒకరి ఫోన్లో ఎన్నో సీక్రెట్ లు ఉంటాయి. ఫోన్స్ ఇవ్వడానికి ఎవ్వరు ఇష్టపడరు. అదే పాయింట్ మీద యంగ్ డైరెక్టర్ అయిన ప్రదీప్ రంగనాథన్ 'లవ్ టుడే' సినిమా చేశాడు. ఈ సినిమా సూపర్ సక్సెస్ అయింది. ఆ థాట్ ఈ జనరేషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఉండడంతో సినిమా సూపర్ సక్సెస్ అయింది.

ఆరెంజ్ సినిమా అప్పుడు ఆడక పోవడానికి కారణం అప్పుడు ఫోన్లు వాడే వాళ్ళ సంఖ్య తక్కువగా ఉంది. అలాగే ఆ సన్నివేశం ప్రేక్షకులకు పెద్దగా



ఎఫెక్టివ్ గా అనిపించలేదు. ఒక సినిమా సక్సెస్ అవ్వాలంటే అప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి అప్పుడున్న ప్రేక్షకుల మెంటాలిటీని బేస్ చేసుకొని అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా సినిమాని తెరకెక్కించాలి. అడ్వాన్స్డ్ ఆలోచనలతో సినిమాని తీస్తే కొన్ని సందర్భాల్లో సక్సెస్ ని సాధించవచ్చు కానీ అప్పుడున్న ప్రేక్షకుల మైండ్ సెట్ ప్రకారం ఆ సినిమా ఎక్కువ మందికి రీచ్ అయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి...



ప్రకృతి పావని షీర్ మెటాలిక్ గ్రే ఎన్‌సెంబుల్‌లో తలదాచుకుంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com